
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
శనివారం 27 ఏప్రిల్ 2024



హామీల అమలులో కాంగ్రెస్ విఫలం 8లో..
ఎల్ఎస్‌సీఎస్ చైర్మన్‌గా తిరుపతిరెడ్డి 8లో..

లోపం ఎక్కడ..?

ఇంటర్ ఫలితాలపై పోస్టుమార్టం

తగ్గిన ఉత్తీర్ణత శాతం

నిరుత్సాహానికి గురవుతున్న తల్లిదండ్రులు

విద్యాశాఖ అధికారుల సమీక్ష

●● జిల్లాలోని కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 120 మంది విద్యా ర్థులుండగా కేవలం 37 మంది విద్యార్థులు మాత్రమే పాస్ అయ్యారు. కళాశాల కేవలం 31శాతం ఉత్తీర్ణతను సాధించింది. ప్రథమ సంవత్సరం లో 157 మంది విద్యార్థులుండగా కేవలం 17 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. కేవలం 10.82 శాతం ఉత్తీర్ణతను కళాశాల సాధించింది.

●● జిల్లాలో రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్ర థమ సంవత్సరంలో 63 మంది విద్యార్థులుండగా కేవలం ఒకే ఒక్క విద్యార్థి పాస్ అయ్యాడు. 62 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. కళా శాల రెండు శాతం ఉత్తీర్ణత సాధించింది. ద్వితీయ సంవత్సరంలో 63 మంది విద్యార్థులకు గాను 15 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. కళాశాల 24 శాతం ఉత్తీర్ణతను సాధించింది.

●● జిల్లాలోని కొడిమ్యాల జూనియర్ కళాశాలలో సెకండియర్‌లో 97 మంది విద్యార్థు లుండగా కేవలం 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కళాశాల 11 శాతం ఉత్తీర్ణతను సాధించింది. అదేవిధంగా ఫస్ట్ ఇయర్‌లో 83 మంది విద్యార్థులుండగా 12 మంది పాస్ అయ్యారు. కళాశాల 14 శా తం ఉత్తీర్ణతను సాధించింది. ఇలా జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఫలితాల్లో చాల వెనుకబడ్డాయి.



జగిత్యాల, మే 26 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షా ఫలితాల్లో జగిత్యాల జిల్లా వెరీ పూర్‌గా మారింది. చావు తప్పి కన్నులొట్ట అన్న చందంగా తయారైంది జిల్లా ఇంటర్మీడి యట్ విద్యాశాఖ పరిస్థితి. ఇంటర్ పరీక్షా ఫలితాల్లో గణమైన స్థానం పదిలం చే సుకుంటున్న జిల్లా అంచనాలను తలకిందులు చేస్తూ దిగువకు జారడం విద్యాభిమానులను నిరాశకు గురిచేస్తోంది. జిల్లా ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్రంలో 21వ స్థానంలో నిలవగా, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 25వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గతంతో పోలిస్తే ఫస్టియర్‌లో కూడా ఉత్తీర్ణత శాతం తగ్గింది.

ఇదిలా ఉండగా ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. ప్రభుత్వ కాలేజీల్లో ఫలితాలు చాలా వెనుక బడ్డాయి. గురుకుల కళాశా లలు, సోషల్ వెల్ఫేర్, కేజీబీవీ, ఎంజేపీ, మైనా ర్టీ కళాశాలల్లో కొంత ఆశాజనకంగా ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వ గురుకుల కళాశాలల్లో వంద శాతం ఫలితాలు వచ్చాయి. ఈ సారి ప్రైవేటు కళాశాలల జోరు సైతం తగ్గడం పట్ల తల్లిదండ్రులు నిరుత్సాహానికి గుర వుతున్నారు. కళాశాలలో స్వల్ప సంఖ్య లో మాత్రమే విద్యార్థులు అధిక మార్కులు సాధించగా, చాలా మంది విద్యార్థులు కనీసం ఉత్తీర్ణత కాకపోవడం విశేషం.

మెరుగుపడని ఫలితాలు...

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇం టర్ ఫలితాలు నిరాశ పర్చాయి. ఇటీవల ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 64.29 శాతం, ప్రథమ సంవత్సరంలో 51.69 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ద్వితీయ సంవత్సరంలో 73.49 శాతం ఉత్తీర్ణత కాగా, ప్రథమ సంవత్సరంలో 63.31 శాతం ఉత్తీర్ణత సాధించారు.

కలెక్టర్ ఆగ్రహం..

జిల్లాలో ఇంటర్ రిజల్ట్స్ నిరాశజనకంగా వచ్చాయని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇంత తక్కువగా ఫలితాలు రావడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేయడంతో పాటు సంబంధిత అధ్యాపకుల పనితీరుపై ఆగ్రహం చెందినట్లుగా అధికార వర్గాలు అంటున్నాయి. ఫలితాలు క్షీణించడానికి బాధ్యులపై అవసరమైన మెమోలు జారీ చేయడం గానీ, బదిలీలు వంటి చర్యలు తీసుకోవాలని సూచించినట్లు ఇంటర్ విద్యా వర్గాల్లో వినిపిస్తోంది.

గతంలో ఎన్నడూ లేని విధంగా దిగువకు...

జిల్లాలో ఇంటర్ ఫలితాలు గతంలో ఎన్నడూ లేని విధంగా దిగువకు వెళ్లాయి. గత యేడాది జిల్లాలో ద్వితీయ సంవత్సరంలో 68 శాతం ఉత్తీర్ణత లభించింది. ప్రథమ సంవత్సరంలో 58 శాతం ఉత్తీర్ణత వచ్చింది. గత యేడాదితో పోలిస్తే సుమారు 4 శాతం ద్వితీయ సంవత్సర ఫలితాలు, సుమారు 7 శాతం ప్రథమ సంవ త్సరం ఫలితాలు దిగువకు జారాయి. దాదాపుగా నాలుగు, అయిదు సంవత్సరాలు ఇంత తక్కువ శాతం ఉత్తీర్ణత ఫలితాలు జిల్లాలో రాలేవని విద్యాశాఖ వర్గాలు అంటున్నాయి.

ప్రభుత్వ, ప్రైవేటు తేడా లేకుండా...

జిల్లాలో ప్రస్తుత యేడాది ఇంటర్ ఫలితాలు ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా అన్ని కళాశాలల్లోనూ నిరాశజనకంగానే వచ్చా యని తల్లిదండ్రులు అంటున్నారు. జిల్లా సగటు ఉత్తీర్ణత 64 శాతం ఉండగా, ప్రభుత్వ కళాశాలల్లో సుమారు 54 శాతం, ప్రైవే టు కళాశాలల్లో సుమారు 62 శాతం ఫలితాలు వచ్చాయి. కేజీబీ వీలు, మోడల్ స్కూల్స్, రెసిడె న్షియల్స్ కళాశాలలో సుమారు 70 శాతం, గురుకుల కళాశాలల్లో 99 శా తం ఫలితాలు వచ్చాయి. జిల్లాలో పలు ప్రైవేటు కళాశాలల్లో సైతం సగ టు కంటే తక్కు వగానే ఫలితాలు వచ్చాయని పలువురు విశ్లేషిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఒకటి రెండు కళాశాలలు మినహా మిగిలిన కళాశా ల లు ఏవీ కూడా జిల్లా సగటు ఉత్తీర్ణత శాతమైన 64 కంటే ఎక్కువగా సాధించలేవని అంటున్నారు.

ఎన్నెన్నో కారణాలు..

జిల్లాలో కరోనా ప్రభావ పరిస్థితి ఉన్న సమయంలో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ప్రస్తుతం సీనియర్ ఇంటర్ పూర్తి చేసుకుం టున్నారని ఇంటర్ విద్యాశాఖ అధికార వర్గాలు అంటున్నాయి. కరోనా కా రణంగా అప్పటి కాలంలో సరియైన బోధన లేకపోవడం, అభ్యసన జరగక పోవడం ఫలితాల శాతం తగ్గడానికి కారణంగా భావిస్తున్నారు. కరోనా సమయంలో మూడేళ్ల విద్యాభ్యాసం అంతంతమాత్రంగా ఉండడం కారణంగా తెలుస్తోంది. విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం సైతం ఫలితాలపై ప్రభావం చూపిందన్న చర్చలు జరుగుతున్నాయి. కళాశాల విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయకపోవడం సైతం కారణంగా బావిస్తు న్నారు. గత యేడాది పలు వురు కాంట్రాక్టు లెక్చరర్లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిం ది. మరింత సమర్థవంతంగా ఫలితాలు తీసుకొని రావాల్సి ఉండగా, ఫలితాలు క్షీణించడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

అడ్వాన్స్ సప్లిమెంటరీపై సన్నద్ధత...

అనుత్తీర్ణులైన విద్యార్థుల సన్నద్ధతపై ఇంటర్ విద్యా అధికారులు దృష్టి సారిస్తున్నారు. ఉత్తీర్ణత శాతం మెరుగయ్యేలా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఒకటి రెండు సబ్జెక్టులతో పాటు తక్కువ మార్కులతో ఫెయిల్ అయిన విద్యార్థులను గుర్తించారు. వారిపై మరింత శ్రద్ధ చూపడం, సబ్జెకులపై భయం తొలిగిపోయేల ధైర్యం చెప్పడం, ఆత్మ విశ్వాసంతో అభ్యసన సాగించేలా ప్రోత్సహించనున్నారు. మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉండగా, ఆలోపు సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నారు.

ఫలితాలు దిగజారడంపై సమీక్షిస్తున్నాము

నారాయణ, జిల్లా ఇంటర్ విద్యాధికారి



జిల్లాలో గతంతో పోలిస్తే ఇంటర్ ఫలితాలు దిగజారాయి. ఇందుకు గల కారణాలపై దృష్టి సారించాము. కళాశాల వారిగా, సబ్జెక్టుల వారిగా సమీక్షిస్తున్నాము. ఇప్పటికే కలెక్టర్‌కు అవసరమైన ఫలితాల వివరాలను అందించాము. రాష్ట్ర స్థాయి అధికారులు సైతం వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఫలితాలు మెరుగుపడడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించాము.

జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారు

● మే 1న కోరుట్లలో..ధర్మపురిలో 3న బహిరంగ సభలు

● ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి

జగిత్యాల, మే 26 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగం గా జగిత్యాల జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఖరారైనట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 1వ తేదీన ఉ దయం 11 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కో రుట్లలో జన జాతర సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ధర్మపురి పట్టణంలో మే 3వ తేదీన ఉదయం 11 గంటలకు జన జాతర సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై ప్రచారాన్ని హోరెత్తించనున్నారని వివరించారు. సభా స్థలాలు నిర్ణ యించాల్సి ఉందన్నారు. నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీల గెలుపు కోసం సీఎం ప్రచారం నిర్వ హించనున్నారన్నారు. ఈమేరకు రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ ఖరారైం దన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సీఎం రేవంత్‌రెడ్డి జన జాతర సభల ను విజయవంతం చేయాలని కోరారు.

ఐదేళ్లలో ఎంపీ బండి సంజయ్ చేసిందేమీ లేదు

బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 26: ఐదేళ్లలో ఎంపీ బండి సంజయ్‌కుమార్ కరీం నగర్‌కు గానీ, పార్లమెంట్ నియోజకవర్గానికి, ప్రజలకు చేసిందేమి లేదని బీ ఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక అంబేద్కర్ స్టేడియంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల క మలాకర్‌తో కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ వాకర్స్‌ను కలిసి ఎంపీగా తనకు ఓ టు వేసి గెలిపించాలన్నారు. పదేళ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్ర భుత్వం ప్రజల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏడాదికి రెండు లక్షల చొ ప్పున రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్ర శ్నించారు. స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తెచ్చి జన్‌ధన్ ఖాతాల్లో ప్రజలకు 15 లక్షల చొప్పున వేస్తామని చెప్పిన మోదీ కనీసం 15 రూపాయలు కూడా ఖాతాల్లో జమచేశారా అని ప్రశ్నించారు. ఎంపీగా ఏమి చేశావో చెప్పమని బండి సం జయ్‌ని అడిగితే కేంద్ర పథకాల నుంచి నిధులు తెచ్చామని చెప్పడం వి డ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రా మకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్‌సింగ్, కార్పొరేటర్లు తోట రాములు, అయిలేందర్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనం పెంచే వరకు పోరాటం

కూలీలతో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

సారంగాపూర్, ఎప్రిల్, ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంచే వరకు వా రి పక్షాన నిలిచి పోరాటం చేస్తామని ఎమ్మెల్యే డాక్టరు సంజయ్ కుమార్ అ న్నారు. ఎంపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మండలం లోని లక్ష్మీదేవిపల్లి అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో పొందు పరిచిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. కేసీఆర్ ప్ర భుత్వం అన్ని వర్గాల ప్రజలకు కల్యాణ లక్ష్మీ పథకం అమలు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న తులం బంగారం, శుభమస్తూ పథకాలకు డి సెంబరు, 9నుంచి వివాహం అయిన మహిళలకు ఎందుకు అమలు చేయ డం లేదన్నాచారు. సబ్సీడి గ్యాస్‌పై సబ్సీడి ఎప్పుడు వస్తదో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఈ పార్టమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజీ రెడ్డి గోవర్ధన్ రెడ్డిని కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల రాజేందర్‌రెడ్డి, జడ్పీటీసీ మనోహర్‌రెడి, ఎంపీటీసీ సుధాకర్‌రావు, వైస్ ఎంపీపీ సురేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి

కరీంనగర్‌లో 20 మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

కరీంనగర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరీం నగర్ పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ల పరిశీ లన ప్రక్రియ శుక్రవారం పూర్తయింది. కలెక్టరేట్ కాన్ఫరె న్స్ హాలులో అభ్యర్థులు, వారి తరఫున హాజరైన ప్రజా ప్రతినిధుల సమక్షంలో కరీంనగర్ పార్లమెంట్ ఎన్ని కల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్‌క టారి యా పర్యవేక్షణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి 53 మం ది అభ్యర్థులు దాఖలు చేసిన 94 నామినేషన్లను పరిశీ లించారు. లోపాలున్న, సరిగా వివరాలు సమర్పించని 20 మంది నామినేషన్లను తిరస్కరించినట్లు కలెక్టర్ వెల్లడిం చారు. 33 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించి నట్లు తెలిపారు. తిరస్కరణకు గురైన అభ్యర్థుల సెక్యూరి టి డిపాజిట్‌ను తిరిగి ఇస్తామని, నామినేషన్ ఎందు కు తిరస్కరణకు గురైందో అభ్యర్థులకు తెలియజేస్తామన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన కలిగిఉండాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, మే 26 (ఆంధ్రజ్యోతి): సెక్టోరల్ అధికారుల ఎన్నికల విధులపై అ వగాహన కలిగిఉండాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశించారు. శుక్రవా రం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల సెక్టోరల్ అధికారు లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ సెక్టోరల్ అధికారికి ఎన్నికలకు సంబంధించిన విధులు తెలి సి ఉండాలని, గైడ్ లైన్స్ చదవాలని ఆదేశించారు. తమ తమ పరిధిలోని పోలిం గ్ కేంద్రాల్లో సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్లు దివాకర, రాంబాబు, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధు సుదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ తిరుపతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ పర్సన్‌ల కేటాయింపు...

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ పర్సన్‌ల రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించా రు. జిల్లా పరిధిలోని 930 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ పర్సన్‌లను కేటాయించా మని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు డిఎం నింజే, అద నపు కలెక్టర్లు రాంబాబు, ఆర్డీవోలు మధుసుదన్, ఆనంద్ కుమార్, సం బంధి త తహసీల్దార్లు, ఇతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పెన్షనర్లకు పెద్దపీట

మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 26 :పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి అభివృద్ధికి పెద్దపీట వేసి న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ టీచర్ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం మోహన్‌రెడ్డి పర్యటించారు. పెన్షన ర్ల సంఘ భవనంలో పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిజా మాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్‌రెడ్డిని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క రిపై ఉందన్నారు. ఐటీ సమస్యల పరిష్కారంతో పాటు ఈఎహెచ్ఎస్ అమలుకు కృషి చేసే బాధ్యత తీసుకుంటా నన్నారు. జీవన్‌రెడ్డి గొంతును పార్లమెంట్‌లో వినిపించే లా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షు రాలు విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, నాయకులు ఎల్ల గంగరా జం, రవీందర్, రాములు తదితరులు ఉన్నారు.

ఐఎన్‌సీ అంటేనే ఇటలీ నేషనల్ కాంగ్రెస్

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్



అంబేద్కర్ చిత్రపటానికి నమస్కరిస్తున్న ఎంపీ బండి సంజయ్‌కుమార్

మానకొండూర్, ఏప్రిల్ 26 : ఐఎన్‌సీ అంటేనే ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, దీన్ని స్థాపించినోడు బ్రిటీషోడు, కానీ బీజేపీ అంటేనే భారతీయుల ఆత్మ అని క రీంనగర్ ఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మానకొండూర్‌లో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో దళిత సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ ద ళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నది నరేంద్రమోదీ ప్రభు త్వం అన్నారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవమానించాయని అలాంటి పార్టీలకు దళితులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే పేదలు సహా ఎవ్వరు చనిపో యినా వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తుందని హె చ్చరించారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇన్‌చార్జి శ్యాం పిట్రోడ స్పష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. 57 ఏళ్ల దేశాన్ని పాలించిన పార్టీ ఏనాడు దళితుల అభ్యున్నతికి పనిచేయలేదన్నారు. పార్లమెంట్‌లో దళితు ల హక్కులపై మాట్లాడుతున్న అంబేద్కర్‌ను ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నె హ్రూ అడ్డుకున్నారని ఆరోపించారు. తెలంగాణలో మొదటి సీఎం దళితుడేనని హమీ ఇచ్చి ఓట్లు దండుకున్న తర్వాత కేసీఆ ర్ దళితులను మోసం చేశాడని ఆరోపించా రు. కరీంనగర్‌లో మరోసారి బీజేపీ విజయం సాధించి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చే యడం ఖాయమన్నారు.

అభివృద్ధిని పట్టించుకోని వారికి గుణపాఠం చెప్పాలి

కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 26: అధికారంలో ఉన్నప్పుడు అభివృ ద్ధిని పట్టించుకోని నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని కరీంనగర్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం రోడ్‌షో నిర్వహిం చి, బస్టాండ్ ప్రాంతంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీలుగా పనిచేసిన వినోద్‌కుమార్, బండి సంజయ్‌కుమార్ ఏనాడు ప్రజల బాగో గులు పట్టించుకోలేదన్నారు. దేవుడి పేరుతో ఓట్ల రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కనీస పరిజ్ఞానం లేని సంజయ్ కుమార్ నోటికి వచ్చినట్లు మాట్లాడం మానుకోవాలన్నారు. బీ ఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరంకుశంగా పాలన కొన సాగించారన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేయడానికి వస్తు న్న తనను ఆదిరించాలని కోరారు. రైతుల రుణమాఫీ చేయ డానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, కొంతమంది నాయకులు



ఇల్లంతకుంటలో వెలిచాల రాజేందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

చేసే ప్రకటనలు నమ్మవద్దన్నారు. మహిళల సంక్షేమమే ధ్యే యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రా ఘవరెడ్డి పాల్గొన్నారు.

పెద్దపల్లి స్థానానికి 14మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ

పెద్దపల్లి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెం టు నియోజకవర్గానికి దాఖలైన నామినేషన్లలో 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించారు. శుక్రవా రం ఉదయం 10 గంటల నుంచి పెద్దపల్లి పార్లమెంట్ ఎ న్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నా మినేషన్లు దాఖలు చేసిన వారి సమక్షంలో పత్రాలను ప రిశీలించారు. 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇందులో 14మంది అభ్యర్థులకు సంబంధించిన 24నామినేషన్ పత్రాలు నిబంధనల ప్రకా రం లేనందున వాటిని ఎన్నికల అధికారి తిరస్కరించారు. భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం సమర్పించిన 49 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఆమోదించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించా రు. ప్రధాన పార్టీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, బీజేపీ అభ్యర్థి గొమాసే శ్రీనివాస్, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నామినేషన్లు నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్నందున ఆమోదించారు.

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

కరీంనగర్ లీగల్, ఏప్రిల్ 26: ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను తాగుడుకు బానిసై ఆమెను రోకలిబండతో కొట్టి హత్య చేసిన నేరంలో నిందితుడు భర్తకు జీవిత ఖైదుతోపాటు 2000 రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి బి ప్రతిమ శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా భీముని మండలం వాడ్ల గ్రామానికి చెందిన డోకా బక్కయ్య కూతురు వసంతను మహారాష్ట్రకు చెందిన వ్యక్తితో వివాహం జరిపించారు. ఏడాదిన్నర తర్వాత బక్కయ్య ఇంటిముందు గల మహ్మద్ సాబీర్ (30) వసంతతో ఉన్న పరిచయంతో ఆమెకు మాయమాటలు చెప్పి తీసుకొని వెళ్లి వివాహం చేసుకున్నాడు. ఈ సంఘటన తర్వాత బక్కయ్య తన కుటుంబంతో సహా బతుకుదెరువు కోసం చొప్పదండి మండలం మంగళ్ళపల్లికి వచ్చి జీవిస్తున్నాడు. వసంతకు కూడా ఆర్థిక ఇబ్బందులు రావడంతో కుటుంబంతో సహా తండ్రి వద్దకు వచ్చి వారితో కలిసి జీవిస్తున్నది. వసంత భర్త సాబీర్ తాగుడుకు బానిసై 2017 అక్టోబర్ 13న రాత్రి తాగివచ్చి భార్యతో గొడవపడి ఆమెను రోకలిబండతో తీవ్రంగా గాయపరచడంతో ఆమె ఆసప్రతిలో చికిత్స పొందుతూ చనిపోయింది. ఈ సంఘటనపై బక్కయ్య చొప్పదండి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సాబీర్‌పై హత్యానేరం కేసు నమోదు చేయగా అప్పటి సీఐ లక్ష్మీబాబు కేసు దర్యాప్తు జరిపి చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ వింజమూరి వెంకటేశ్వర్లు కోర్టులో ప్రవేశపెట్టి వాదించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన జడ్జి నిందితుడు సాబీర్‌కు జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

తిమ్మాపూర్, ఏప్రిల్ 26: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో మోతె మల్లమ్మ(75) అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతె మల్లమ్మ(75)గురువారం ఉదయం ఇంటి ముందు శుభ్రం చేస్తున్న క్రమంలో ఆమె కుడిచేయిపై గుర్తు తెలియన విష పురుగు కుట్టింది. కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మల్లమ్మ మరణించింది. మల్లమ్మ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

భూమి ఫోర్జరీ కేసులో ఇద్దరి అరెస్టు

వీణవంక, ఏప్రిల్ 26: మండలంలోని మల్లారెడ్డిపల్లిలో 2.26 ఎకరాల వ్యవసాయ భూమిని ఫోర్జరీ చేసి ఇతరులకు విక్రయించిన కేసులో శుక్రవారం పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మల్లారెడ్డిపల్లికి చెందిన దూలం రాజయ్య తన 2.26 ఎకరాల వ్యవసాయ భూమిని అవసరం నిమిత్తం గ్రామానికి చెందిన మేకల మోహన్‌రెడ్డికి 1.13, కొలిపాక రామస్వామికి 1.13 ఎకరాలు విక్రయించారు. ఈ భూమిని వారి పేరిట రిజిస్ట్రేషన్ చేశాడు. భూమి విక్రయం రాజయ్య మేనల్లుడు బొంగోని స్వామికి ఇష్టం లేక పోవడంతో అతడు రెవెన్యూ కార్యాలయ సిబ్బందితో ఒప్పందం చేసుకుని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. దీనికి గతంలో పని చేసిన డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ధరణి ఆపరేటర్ అరుణ్ చౌదరి సహకరించారు. ఈ మేరకు వారికి స్వామి రెండు లక్షల రూపాయలు ముట్టజెప్పేందుకు ఒప్పందం చేసుకు న్నాడు. పథకం ప్రకారం మోహన్‌రెడ్డి, కొలిపాక రామస్వామికి రిజిస్టేషన్ ఒరిజనల్ పత్రాలు సిబ్బంది ఇవ్వలేదు. భూమి హక్కు పత్రాల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న వారిని వేలి ముద్రలు వేస్తేనే ఒరిజనల్ పత్రాలు వస్తాయని ధరణి ఆపరేటర్ నమ్మించాడు. వారి అతడి మాటను విశ్వసించి వేలిముద్రలు వేశారు. దీంతో వారి పేరు మీద ఉన్న భూమి బొంగోని స్వామికి విక్రయించినట్లు పత్రాలు తయారు చేసి అందజేశారు. కబ్జాల్లో మోహన్‌రెడ్డి, రామస్వామి ఉన్నప్పటికీ హక్కు పత్రాలు స్వామి పేరిట ఉన్న విషయం తెలియడంతో బాధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇద్దరు నిందితులు స్వామితో పాటు అరుణ్ చౌదరిని అరెస్టు చేశామని, ఈ కేసుతో సంబంధం ఉన్న మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని ఎస్సై తిరుపతి తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

డిప్లొమా కోర్సులో చేరికకు
దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 26: కేంద్ర జౌళి మంత్రిత్వశాఖకు సంబంధించిన ఒరిస్సా రాష్ట్రంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, బార్గా కళాశాలలో మూడు సంవత్సరాల డిప్లొమా ఇన్ హ్యాండ్లూం, టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సులో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ట్లు చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకుడు ఎస్ చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై జూలై 16, 2024 నాటికి జనరల్ కేటగిరిలో 15 నుంచి 23 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలలో 15 నుంచి 25 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, ఈ కళాశాలలో తెలంగాణ రాష్ట్రానికి తొమ్మిది సీట్లు కేటాయించారని తెలిపారు. ఔత్సాహిక విద్యార్థులు జూన్ 10, 2024లోగా వారి దరఖాస్తులను నిర్ణీత ప్రొఫార్మాలో నెల్లూరు జిల్లాలోని ప్రిన్సిపాల్, ఎస్‌పీకేఎం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ వెంకటగిరి చిరునామాకుగానీ, కరీంనగర్ మంకమ్మతోటలోని సహాయ సంచాలకుడు చేనేత, జౌళిశాఖ కార్యాలయంలో గానీ సమర్పించవచ్చని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనారోగ్యంతో బావిలో దూకి
వివాహిత ఆత్మహత్య

తిమ్మాపూర్, ఏప్రిల్ 26: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో గల 8వ డివిజన్ అలుగు నూర్‌లో అనారోగ్య సమస్యలతో మనస్తాపం చెంది శుక్రవారం ఓ వ్యవసాయ భావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అలుగునూర్‌కి చెందిన పున్నం సత్తమ్మ(51) రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతోంది. చికిత్స కోసం ఆస్పత్రులకు వెళితే డబ్బులు ఖర్చు అవుతున్నా నయం కావడం లేదని మనస్తాపం చెందింది. శుక్రవారం తెల్లవారు జామున 5గంటలకు సత్తమ్మ వాకింగ్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. సత్తమ్మ భర్త శ్రీనివాస్, కుమారుడు హరిష్ ఆమె కోసం గాలి స్తుండగా కొద్ది దూరంలో ఉన్న ఓ వ్యవసాయ బావి వద్ద సత్తమ్మ చెప్పులు గమనించారు. బావిలోకి చూడగా సత్తమ్మ మృత దేహం కనిపించింది. సత్తమ్మ అన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చేరాలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 26: మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని వెటర్నరీ ఆసుపత్రిలోని అటెండర్ ముద్దం గంగాధర్(42) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మదం గంగాధర్ పనుల నిమిత్తం మెట్‌పల్లి పట్టణానికి వెళ్తున్న క్రమంలో వెల్లుల్ల గ్రామ శివారులోని వీఆర్ఎమ్ గార్డెన్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు


కోడె మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

వేములవాడ, ఏప్రిల్ 26: వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం శుక్రవారం భక్తులతో రద్దీగా మారింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని తరించారు. తొలుత ఆలయ కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి, ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి ప్రవేశించి శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కళాభవన్‌లో శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం, సత్యనారాయణ వ్రతం, బాలాత్రిపుర సుందరి దేవి ఆలయంలో కుంకుమ పూజ తది తర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొ క్కును పెద్ద సంఖ్యలో భక్తులు చెల్లించుకున్నారు. అనుబంధా లయమైన బద్దిపోచమ్మ దేవాలయం సైతం భక్తులతో క్రిక్కిరిసిపోయింది. వందలాది మంది భక్తులు బద్దిపోచమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

శ్రీలంక అమ్మాయి.. తెలంగాణ అబ్బాయి

- ఎల్లలు దాటిన ప్రేమ.. పెళ్లితో ఒక్కటయ్యారు..

రాయికల్/మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 26: జగిత్యాల జిల్లా రాయికల్ మండంలోని భూపతిపూర్‌లో శ్రీలంక అమ్మాయి.. తెలంగాణ అబ్బాయి శుక్రవారం ప్రేమ పెళ్లి చేసుకుని ఒక్కటయ్యారు. శ్రీలంక దేశానికి చెందిన మరియక్రిష్టియన్ జోర్డాన్ దేశంలో ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని మెట్‌పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లికి చెందిన జోగిడె అశోక్ ఇదే కంపెనీలో పని చేస్తున్నాడు. మూడేళ్ల పాటు ఒకే కంపెనీలో పని చేయడంతో వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించింది. ఇరువైపు లా కుటుంబసభ్యులకు తమ ప్రేమ విషయం చెప్పారు. కుటుంబసభ్యుల అంగీకారంతో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించకున్నారు. ఇటీవల అశోక్ తన ప్రేమికురాలు మరియతో స్వగ్రామానికి చేరుకున్నారు. అశోక్‌కు తల్లిదండ్రులు లేకపోవడంతో రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన తన సోదరి ఇంటికి వచ్చి శుక్రవారం పెళ్లి ముహూర్తం పెట్టుకున్నారు. రామోజీపేట మండలంలోని భూపతిపూర్ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో కుటుంబసభ్యులు, బంధువుల మధ్య హిందూ సాంప్రదాయం ప్రకారం వివాహం జరిపించారు.


పెళ్లి చేసుకుంటున్న
శ్రీలంక అమ్మాయి-తెలంగాణ అబ్బాయి

రోడ్డు ప్రమాదంలో రిటైర్డు ఉద్యోగి మృతి

ముస్తాబాద్, ఏప్రిల్ 26 : ముస్తాబాద్ మండలం సిద్దిపేట దారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉద్యోగి మృతి చెందారు. ముస్తాబాద్ పట్టణానికి చెందిన అబ్రమేని సాయిలు ముస్తాబాద్ వైపు నుంచి సిద్దిపేట ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. సిద్దిపేట వైపు నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ద్విచక్రవాహనంతో పాటు సాయిలును రోడ్డు మీద నుంచి పక్కన ఉన్న గుంతవైపు కొంత దూరం ఈడ్చుకెళ్లింది. ద్విచక్ర వాహనం, కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యాయి. సా యిలుకు తీవ్రమైన గాయాలు కావడంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమం కావడంతో మరణించినట్లు వైద్యులు తెలిపారు. సాయిలుకు భార్య పరమేశ్వరి, కూతుళ్ల వెన్నెల, అర్చన ఉన్నారు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సంఘం అధ్యక్షుడు పుల్లూరి రవి, మాజీ ఎంపీటీసీ గజ్జెల రాజు, పిట్ల విఠల్, రంజాని రాజలింగం సామాజిక వర్గ సభ్యులు డిమాండ్ చేశారు. కారు అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.


సాయిలు(ఫైల్)

కొడుకును రోకలిబండతో బాది హత్య చేసిన తండ్రి

- రాణాలో లొంగిపోయిన నిందితుడు శ్రీనివాస్ - ఆన్‌లైన్ గేమ్స్, అప్పులే హత్యకు కారణం

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 26: ఆన్‌లైన్ గేమ్స్‌తో డబ్బులు పోగొట్టుకుని లక్షల రూపాయలు అప్పుచేస్తున్న కొడుకును తండ్రి వారించాడు. అయినా వినకుండా హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నానని చెబుతూ స్నేహితులతో జల్సాలు చేస్తూ, ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ స్థాయికి మించి 15 లక్షల వరకు అప్పులు చేశాడు. ఈ అప్పులు తీర్చేందుకు వారికి ఉన్న మూడు గుంటల భూమిని విక్రయించాలని కొడుకు తన తండ్రిపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నాడు. ఒక దశలో భూమిని అమ్మకుంటే చంపుతానని తండ్రిని బెదిరించాడు. దీంతో కొడుకు తనను ఎలాగైనా హత్య చేస్తాడని భయంతో కొడుకు ఇంటిలో ఉన్నప్పుడు ఇంటికి రాకుండా బయటనే గడిపాడు. తనను చంపక ముందే తనే కొడుకును చంపాలని నిర్ణయించుకుని అమలు చేశాడు. కరీంనగర్ రూరల్ సీఐ ఏ ప్రదీప్‌కుమార్, మృతుడి బంధువుల వివరాల ప్రకారం... కొత్తపల్లి మండలం చింతకుంటగ్రామానికి చెందిన పెరుమాండ్ల శివసాయి(21) హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నానని చెబుతూ ఎలాంటి పనిచేయకుండా ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ స్నేహితులతో జల్సాగా తిరుగుతూ 15 లక్షల వరకు అప్పుచేశాడు. ఈ అప్పులు తీర్చేందుకు ఉన్న మూడు గుంటల భూమిని విక్రయించాలని ఆరు నెలలుగా తండ్రి శ్రీనివాస్‌పై తీవ్రఒత్తిడి తీసుకువస్తున్నాడు. జల్సాలకు అలవాటైన కొడుకు పద్ధతి మార్చుకోవాలని ఎంత నచ్చజెప్పినా వినలేదు. భూమి విక్రయించకుంటే చంపుతానని శివసాయి తన తండ్రిని బెదిరిస్తున్నాడు. ఈక్రమంలో తనను కొడుకు చంపుతాడని అనుమానించిన శ్రీనివాస్... కొడుకు ఇంటికి వచ్చిన సమయంలో భయంతో బయటకు వెళుతున్నాడు. ఎలాగైనా కొడుకును చంపాలని నిర్ణయించుకున్న తండ్రి శ్రీనివాస్ ఐదు నెలలుగా సమయం కోసం ఎదురుచూస్తున్నాడు. శుక్రవారం ఉదయం 10గంటలకు ఇంట్లో ఎవరూలేని సమయంలో మంచంపై నిద్రిస్తున్న కొడుకు పెరుమాండ్ల శివసాయి తల, ముఖంపై రోకలిబండతో కొట్టాడు. తప్పించుకునే ప్రయత్నం చేయటంతో అప్పటికే సిద్ధం చేసుకున్న కారంపొడిని కళ్లల్లో చల్లాడు. ఆ వెంటనే రోకలిబండతో మరో నాలుగుసార్లు తలపై కొట్టగా తల పగిలి తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కొడుకును చంపిన తరువాత నిందితుడు శ్రీనివాస్ డయల్ 100 కాల్ చేసి కొత్తపల్లి పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. మృతుడి తండ్రి శ్రీనివాస్ మున్సిపాలిటీలో కాంటాక్టు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సంఘటనా స్థలాన్ని కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ పరిశీలించి, విచారణ జరిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.


శివసాయి(ఫైల్)

తనిఖీల్లో నగదు పట్టివేత

చందుర్తి, ఏప్రిల్ 26: ఎన్నికల నేపథ్యంలో తనిఖీల్లో భాగంగా ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.53,000 నగదును చందుర్తి పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు చేపట్టగా చందుర్తికి చెందిన సాయి వంశీని తనిఖీ చేశారు. ఈ మేరకు నగదు బయటపడినట్లు తెలిపారు. రూ. 50 వేలకు పైగానగదు తీసుకెళ్లేటప్పుడు దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు దగ్గర ఉంచుకోవాలని లేనట్లయితే స్వాధీనం చేసుకుంటామని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

భూ ఆక్రమణ కేసులో పోలీసు కస్టడీకి నిందితులు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 26: నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి, ఇదివరకే విక్రయించిన భూమిని తిరిగి ఆక్రమించినందుకు అరెస్టు అయి జైలులో ఉన్న నిందితులు మూల తిరుమలరెడ్డి, లంక శేఖర్‌ను కరీంనగర్ రూరల్ సీఐ ఏ ప్రదీప్‌కుమార్ కోర్టు ద్వారా 24 గంటల పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. అనంతరం ఇద్దరి ఇళ్లలో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి, ఇదివరకే విక్రయించిన భూమిని తిరిగి ఆక్రమించినందుకుగాను బాధితుడు కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన తెల్ల రాజయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు విచారణ చేపట్టిన కరీంనగర్ రూరల్ పోలీసులు, నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అందులో ఇద్దరిని కరీంనగర్ తీగలగుట్టపల్లికి చెందిన మూల తిరుమలరెడ్డి, కరీంనగర్ విద్యారణ్యపురి కాలనీకి చెందిన లంక శేఖర్‌ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. మెజిస్ట్రేట్ ఆదేశాలతో 14 రోజుల రిమాండ్‌కు తరలించిన విషయం విదితమే. ఈ కేసులో మరింత విచారణ చేసేందుకు సీఐ ఏ ప్రదీప్ కుమార్ నిందితులిద్దరి ఇళ్లలో సోదాలు జరిపి కేసుకు సంబంధించిన పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్నారు.


నిందితుల ఇళ్లలో సోదాలకు తీసుకువెళుతున్న సీఐ ఏ ప్రదీప్‌కుమార్

ఘనంగా పోచమ్మ బోనాలు


బోనాలతో ఆలయానికి వెళుతున్న మహిళలు

కొడిమ్యాల, ఏప్రిల్ 26: మండలంలోని చెప్యాల గ్రామంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. గ్రామంలోని రజక కులస్తులు, సుమారు 60 మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని ఆలయం వరకు డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయం వద్దకు వెళ్లి పూజలు చేసారు. అనంతరం నైవేద్యాలను సమర్పించుకున్నారు. పిల్లా పాపలను చల్లంగా చూడాలని పోచమ్మ దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. మడలేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈదమ్మ, నందీశ్వరుల విగ్ర హాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమాల్లో రజక సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

సీడ్ ప్లాంట్‌లో పోలీసుల తనిఖీలు

శంకరపట్నం, ఏప్రిల్ 26: శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులోని కావేరి సీడ్ ప్లాంట్‌లో సీపీ ఆదేశాల మేరకు హుజూరాబాద్ రూరల్ సీఐ వెంకట్ ఆధ్వర్యంలో కేశవపట్నం పోలీసులు, కేంద్ర బలగాలు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కావేరి సీడ్ ప్లాంట్‌లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్న వలస కార్మికుల ఆధార్‌కార్డులు, ఇతర అడ్రస్ ప్రూఫులను పరిశీలించారు. ప్లాంట్ ఆవరణలో వారు నివాసం ఉండే క్వార్టర్స్‌లో కార్మికులు అసాంఘిక కార్యకలాపాలకు పడుతున్నారా, ఏమైనా మత్తు పదార్థాలు వాడుతున్నారా అనే విషయంపై పూర్తి స్థాయిలో తనిఖీ నిర్వహించారు. అనంతరం సీఐ వెంకట్ సీడ్ ప్లాంట్ నిర్వాహకులతో మాట్లాడారు. వలస కార్మికుల పూర్తి ఆధారలతో కూడి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆముదాలపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల విజేత కరీంనగర్ మహిళా జట్టు


చాంపియన్‌గా నిలిచిన మహిళల కరీంనగర్ జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, ఏప్రిల్ 26: తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ హాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ తెలంగాణ హ్యాండ్ బాల్ ప్రీమియం లీగ్ పోటీల్లో కరీంనగర్ జిల్లా మహిళల జట్టు విజయం సాధించింది. ఈనెల 24, 25, 26 తేదీల్లో మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో కరీంనగర్ జిల్లా మహిళల జట్టు రాష్ట్రంలోని వివిధ జట్లపై విజయం సాధించి ట్రోఫీ గెలుచుకుందని జిల్లా అండ్ వాల్ అసోసియేషన్ హాయ్ బాధ్యులు జిట్టవేణి శ్రీనివాస్ తెలిపారు .ఈ సందర్భంగా ప్రథమ స్థానం సాధించిన మహిళల జట్టును జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్ ,ఎం.డి యూనిస్ పాషా, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు నందలి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, హ్యాండ్ బాల్ అసోసియేషన్ బాధ్యులు కలిగేటి శ్రీనివాస్, జట్టుపల్లి అశోక్ ,రాజ్ కుమార్, భాస్కర్ ,వడ్లూరి రాజేందర్, ఐతర వేణి శ్రీనివాస్ , అనుప్ రెడ్డి, వీరుపాల్ రెడ్డి తదితరులు అభినందించారు.

ఆరేళ్ల అనంతరం నిందితుడి అరెస్టు

- కేసు నుంచి తప్పించుకోవడానికి విదేశాలకు

- తిరిగివస్తుండగా ఏయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్న పోలీసులు


మాట్లాడుతున్న డీఎస్పీ రఘుచందర్

మల్యాల, ఏప్రిల్ 26: ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులో నిందితుడిని ఆరేళ్ల అనంతరం శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపిన వివరాల ప్రకారం.. 2018లో సాజిద్‌ఖాన్, సాయిగణేష్, సాగర్, బావు మహేష్ అనే యువకులపై ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసు నమోదు అయింది. కేసు నుంచి తప్పించుకోవడానికి మహేష్ విదేశాలకు వెళ్లాడు. మిగితా ముగ్గురు నిందితులను గతంలోనే పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. మహేష్ ఇండియా వస్తున్నా డనే సమాచారం మేరకు మల్యాల సీఐ నీలం రవి ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం హైదరాబాద్‌లోని ఏయిర్‌పోర్టులో అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరు పరిచారు.

మే 3న డాక్ అదాలత్

భగత్‌నగర్, ఏప్రిల్ 26: భారతీయ తపాలశాఖ ఆధ్వర్యంలో మే 3వ తేదీన డాక్ అదాలత్ కార్యక్రమం ని ర్వహించనున్నట్లు కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరిం టెండెంట్ కె శివాజి ఒకప్రకటనలో తెలిపారు. పోస్టల్ శాఖకు సంబంధించి ప్రజలకు సంబంధించిన సలహాలు సూచనలు, ఫిర్యాదులను రెండవ డాక్ ఆదాలత్‌లో స్వీకరించనున్నట్లు తెలిపారు. కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న వాటిని డాక్ అదాలత్‌లో స్వీకరిస్తామని తెలిపారు. ఈనెల 29వ తేదీ వరకు ఫిర్యాదులు, సలహాలు సూచ నలు అందించాలన్నారు. కరీంనగర్ డివిజన్ పరిధిలోని జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని సమ స్యలను పోస్టల్ ఎన్‌వలప్స్, కవర్స్‌ను కె శివాజీ, సూ పరిండెండెంట్, పోస్ట్ ఆఫీస్ కరీంనగర్ డివిజన్, కరీం నగర్-505001 అడ్రస్‌కు 29వ తేదీలోగా చేరుకునే విధం గా పంపించాలన్నారు. మే 3న డాక్ అదాలత్ కరీంనగర్ సూపరింటెండెంట్ కార్యాలయం, కరీంనగర్ డివిజన్ మొదటి అంతస్తులో నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైభవోపేతంగా అవబృధ చక్రస్నానం


కలశాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

ఇల్లందకుంట, ఏప్రిల్ 26: శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకుడు శేషం రామాచార్యులు, అర్చకులు వంశీధరాచార్యులు, యాజ్ఞికులు శేషం సీతారామాచార్యుల మంత్రోచ్ఛరణాల నడుమ వైభవోపేతంగా అవబృధ చక్రస్నానం నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం అష్టోత్తరశత (108) కలశాభిషేకం కార్యక్రమం జరిపించారు. స్వామివారి ఉత్సమూర్తులను బాజాభజంత్రిలు, మేళా తాళాలు, వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల నడుమ ఆలయ ఆవరణలోని కోనేరు వద్దకు తీసుకెళ్లి అవబృద చక్రస్నానం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్, భక్తులు సురేందర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

● కన్నుల పండువగా శ్రీపుష్పయాగం

మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కన్నుల పండువగా శ్రీపుష్పయాగం (నాఖబలి) ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు, వంశీధరచార్యులు, యాజ్ఞికులు శేషం సీతారామచార్యులు మంత్రోచ్ఛరణాల నడుమ నిర్వహించారు. రాత్రి 9గంటలకు ద్వాదశా రాధన నిత్యవిధి అనంతరం శ్రీపుష్పయాగం (నాఖబలి) జరిపించారు. కార్యక్రమంలో భక్తులు పండ్లు, పూలు, శ్రీసీతారామచంద్రస్వామి మూర్తులకు సమర్పించారు. నాఖబలి సందర్భంగా తీరొక్క పూలతో కల్యాణ వేదికను ఘనంగా అలంకరించి వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీపుష్పయాగం జరిపించారు. కార్యక్రమంలో ఈవో సుధాకర్, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా వారికి తీర్థ ప్రసాదాలు అందించారు.


కోనేరులో అవబృధ చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

రాయికల్, ఏప్రిల్ 26: రాయికల్ పట్టణ కేంద్రంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ప్రగతి ఉన్నత పాఠశాల ఆశాంకుర-2024 కల్చరల్ డే వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. 2023-24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో బహూకరించారు. అనంతరం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఏర్పాటు చేసి మెడల్‌తో పాటు సర్టిఫికెట్ల అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగులకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

భీమారం, ఏప్రిల్ 26: ఎండాకాలంలో వడదెబ్బ తగులకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. భీమారం మండల కేంద్రంలోని పల్లె దవాఖానాను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, టీబీ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అలాగే పల్లె దవాఖానాకు వచ్చే ప్రతి ఒక్క పేషెంట్‌కు ఓఆర్ఎస్ అందివ్వాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సిద్ధార్థ, ఏఎన్ఎం సుశీల, ఆశ వర్కర్ సంధ్య పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం : డీఆర్డీవో


అంబారిపేటలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీవో

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 26 : జిల్లాలో కొనుగోళ్లను వేగవంతం చేశామని, ఐకేపీ మహిళ గ్రామైక్యసంఘాల ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ చేపడుతున్నామని డీఆర్‌డీవో సంపత్‌రావు అన్నారు. శుక్రవారం జగిత్యాల మండలంలోని ధరూర్, అంబారిపేట గ్రామాల్లో గల ఐకేపీ కొనుగలు కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ జిల్లాలో 137 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు 1.63 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించామని తెలిపారు. రైతులు తమ పేరు నమోదు చేసుకునే సమయంలోనే ఆధార్‌కార్డు, పట్టాపాసుబుక్, బ్యాంక్‌ఖాతాజిరాక్స్ ప్రతులను నిర్వాహకులకు ఇవ్వాలని, సిబ్బంది ఎప్పటికప్పుడు టాబ్ డేటాలో ధాన్యం వివరాలు నమోదు చేయాలని సూచించారు. కేంద్రాల్లో కొనుగోలు ప్ర క్రియ, పుస్తకాల నిర్వహన, నాణ్యత ప్రమాణాలు, తూకం, మౌలికవసదుపాయాలు, తదితర అంశాలను డీఆర్‌డీవో పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారాం, విద్యాసాగర్, వీఓఏలు విజయ, పావని, విజయశేఖర్, కమిటీసభ్యులు, రైతులు, కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

బండి సంజయ్ నియోజకవర్గానికి చేసిందేమి లేదు

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల, ఏప్రిల్ 26: కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ చేసిందేమి లేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంగడి బజారులో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న బోయినపల్లి వినోద్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి కరీంనగర్ ఎంపీగా గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే వినోద్‌కుమార్‌ను గెలిపించాలన్నారు. కేసీఆర్ హయాంలో చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలుపుతూ ప్రచారం చేశారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు స్వామి, లక్ష్మారెడ్డి, ప్రభుదాస్, రమేష్, వెంకటి, శేఖర్, రాకేష్, రాజు, శుకూర్, మనోజ్ తదితరులు ఉన్నారు.

జీవన్‌రెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింగరావు


మాట్లాడుతున్న జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ఏప్రిల్ 26: నిజామాబాద్ పార్లమెంట్‌కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు కోరారు. పట్టణంలో శుక్రవారం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే సిలిండర్, ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షల పరిమితికి పెంచడం వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి, పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఆడెపు మధు, ఎంఎ నయీం, గుర్రాల ప్రవీణ్, మ్యాకల నర్సయ్య, సంతోష్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ


ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కొడిమ్యాల ఎంపీపీ, నాయకులు

కొడిమ్యాల, ఏప్రిల్ 26: బీఆర్ఎస్‌కు చెందిన కొడిమ్యాల ఎంపీపీ మెన్నేని స్వర్ణలత, పలువురు ప్రజాప్రతినిధులతో శుక్రవారం సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే సత్యం సమక్షంలో గంగాధర క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొడిమ్యాల, పూడూర్ సింగిల్ విండోల చైర్మనులు రాజ నర్సింగరావు, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రసాద్, ఎంపీటీసీలు లక్ష్మన్, మల్లా రెడ్డి, సింధు, మిరియా, సుజాత, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీలో చేరగా ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మహిపాల్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి ఉన్నారు.

ఎల్ఎస్‌సీఎస్ చైర్మన్‌గా తిరుపతిరెడ్డి

ఎన్నికను నిర్వహించిన డీసీవో సత్యనారాయణ


తిరుపతిరెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న డీసీవో సత్యనారాయణ

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 26: మెట్‌పల్లి విశాల సహకార సంఘం (ఎల్ఎస్‌సీఎస్) చైర్మన్‌గా కొమిరెడ్డి తిరుపతిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెట్‌పల్లి విశాల సహకార సంఘం చైర్మన్ తీగల లింగారెడ్డిపై తొమ్మిది మంది డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానానికి యాభై అయిదు రోజుల తరువాత తెరపడింది. శుక్రవారం డీసీవో సత్యనారాయణ కార్యాలయంలో బల పరీక్ష కోసం నిర్వహించిన సమావేశానికి సహకార సంఘంలోని 13 మంది డైరెక్టర్లకు పది మంది హాజరవ్వడంతో చైర్మన్ పదవిపై అవిశ్వాసం వీగిపోయి కొమిరెడ్డి తిరుపతిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీసీవో మాట్లాడుతూ సహకార సంఘంలోని 13 మంది డైరెక్టర్లలో తొమ్మిది మంది డైరెక్టర్లు చైర్మన్ తీగల లింగారెడ్డిపై ఫిబ్రవరి 12న జగిత్యాల జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారన్నారు. దీంతో బల నిరూపణ కోసం డీసీవో కార్యాలయం మార్చి 1న నిర్వహించేందుకు ఫిబ్రవరి 13న నోటీసులు జారీ చేసిందన్నారు. దీంతో ఉద్దేశపూర్వకంగా అవిశ్వాసం పెట్టినట్లు చైర్మన్ తీగల లింగారెడ్డి హైకోర్టును ఆశ్రహించడంతో రహస్యంగా అవిశ్వాసంపై బల నిరూపణ సమావేశం నిర్వహించి ఫలితాలను హైకోర్టుకు అందజేయాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. డీసీవో సత్యనారాయణ మార్చి 1న సమావేశం ఏర్పాటు చేయగా 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానానికి హాజరయ్యారన్నారు. కోరంకు సరిపడా డైరెక్టర్లు హాజరు కావడంతో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డీసీవో హైకోర్టు ఆదేశాల మేరకు ఫొటో, వీడియో చిత్రీకరణతో తొమ్మిది మంది డైరెక్టర్లతో సంతకాలు సేకరించిన పత్రాలను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 26న ఎల్ఎస్‌సీఎస్ చైర్మన్ పదవికి బలపరీక్ష చేపట్టమని జారీ చేసిన ఉత్తర్వులు ఈ నెల 23న అందడంతో 24న డైరెక్టర్లకు నోటీసు లు అందజేయడం జరిగిందన్నారు. బలపరీక్షకు శుక్రవారం 11 గంటలకు సమావేశం నిర్వహించగా 10 మంది డైరెక్టర్లు సురకంటి సంజీవ్‌రెడ్డి, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, గాజా రాజారెడ్డి, చర్లపల్లి హన్మండ్లుగౌడ్, కొప్పెల రాములు, ప్రమీల, సరోజా, మారుతి, శ్రీనివాస్ డైరెక్టర్లు హాజరై కొమిరెడ్డి తిరుపతిరెడ్డిని ఏకగ్రీవంగా ప్రతిపాదించడంతో ఆయనను చైర్మన్‌గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నిజాముద్దీన్, సీఈవో ప్రవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి'


ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 26 : నిజామాబాద్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జీవన్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని వాణినగర్, 36వ వార్డులో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడువాల లక్ష్మణ్, గుంటి జగదీశ్వర్, మహంకాళి రాజన్న, జిల్లా గంగాధర్, సుమ రవి, సత్యనారాయణ ఉన్నారు.

మల్లాపూర్: వచ్చే నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతోని గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకోని బీజేపీ ఎంపీ అర్వింద్ నియోజకవర్గంలోని సమస్యలను పట్టించుకునే మనిషి కాదని, జిల్లా పార్టీ అధ్యక్షుడు మరణిస్తే కనీసం కుటుంబ సభ్యులను పరామర్శించే ఓపిక లేని మనిషి అని విమర్శించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని గెలిపించుకొని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించుకుందమన్నారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతిరెడ్డి పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పేదల అభివృద్ధి కోసం నిరంతరం అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని మాజీ కౌన్సిలర్, పార్టీ సీనియర్ నాయకుడు షాకీర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మద్ధతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. మెట్‌పల్లి పట్టణంలో నేడు సాయంత్రం 5గంటలకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిర్వహించే బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని పార్టీ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం పిలుపునించారు. బూత్ లెవల్ కార్యకర్తలు తమ వార్డుల్లో కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చెతి గుర్తుకు వేటు వేసి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భారీ మెజార్టితో గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నాయకులు రాంప్రసాద్, జెట్టి లక్ష్మణ్, షేక్ మహమ్మద్, వెంకటేష్, నాయిని సురేష్, పాల్గొన్నారు.

రాయికల్: గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు వంద రోజుల ఉపాధి కల్పించడానికి నాటి యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి కోడలు తాటిపర్తి శేరీష్మా రెడ్డి అన్నారు. మండలంలోని వీరాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలు పని చేస్తున్న ప్రదేశానికి వెళ్లి మాట్లాడారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి హరిత రెడ్డి, డాక్టర్ గురువా రెడ్డి, డాక్టర్ మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రావు, మహేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ గోపి మాధవి, గోపి రాజరెడ్డి పాల్గొన్నారు.

మాస్ట్రోలో అలరించిన 'పదనిసలు'

● హాజరైన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే

కథలాపూర్, ఏప్రిల్ 26 : మండల కేంద్రంలోని మాస్ట్రో పాఠశాలలో శుక్రవారం రాత్రి నిర్వహించిన పదనిసలు 2024 కార్యక్రమం అద్యంతం అలరించింది. పాఠశాల దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలను చేసిన అనంతరం మాట్లాడారు. పిల్లలపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను విద్యార్థులు నెరవేర్చాలని, మొబైల్ ఫోన్ల వినియోగంపై తల్లిదండ్రులు నిఘా వేసి ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకుని బాగా చదివి సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేకు పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్, డైరెక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పే మనిషి కాదని ఆగస్టు 15 లోపు రు. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మండలంలోని సిరికొండలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రుణమాఫీ చేస్తామంటే ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ఎన్నికల్లో లబ్ది పొందడానికి హరీశ్‌రావు రాజీనామా డ్రామా తెరపైకి తెస్తుండడం సిగ్గు చేటన్నారు. రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో కాకుండా లేఖ పంపి గన్‌పార్క్ వద్ద బూటకపు ప్రకటన చేయడం విడ్డూరమన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చు కోని బీఆర్ఎస్ నేతలు రుణమాఫీ గురించి మాట్లాడి చులకన అవుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, చెదలు సత్యనారాయణ, గాండ్ల స్వామి ఉన్నారు.

బీఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి రాజీనామా

జగిత్యాల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఇన్‌చార్జి మద్దెల నారాయణ శుక్రవారం రాజీనామా చేసినట్లుగా ప్రకటించారు. బీఎస్‌పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్‌కు రాజీనామా లేఖను పంపినట్లు స్పష్టం చేశారు. అదేవిదంగా బీఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు దేవ్ సింగ్ రాథోడ్ సైతం రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అనివార్య కారణాల వల్ల పార్టీకి రాజీనామా చేశామని వెల్లడించారు. బీఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి మద్దెల నారాయణ, ఉపాధ్యక్షుడు దేవ్ సింగ్ రాథోడ్‌లు రాజీనామా చేయడం బీఎస్‌పీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

కథలాపూర్, ఏప్రిల్ 26 : మండలంలోని భూషణరావుపేటలో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రభుత్వ పాఠశాల శివారులో పలువురు రైతులు వడ్లు ఆరబెట్టుకున్నారు. ఆ ప్రాంతంలో ఒక్కసారిగా విద్యుత్ వైర్ల నుంచి నిప్పులు వచ్చి కింద పడ్డాయి. దీంతో కింద మంటలు చెలరేగడంతో రైతులు అందోళన చెందారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైరింజన్ వచ్చి మంటలన అదుపు చేయడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

'బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి'


కూలీలలతో మాట్లాడుతున్న ఈశ్వర్ కూతురు నందిని

ధర్మపురి, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ధర్మపురి మండలంలోని ఆరెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి శుక్రవారం ఆయన శివాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని కోరారు. ధర్మపురి ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరు రాజేష్‌కుమార్, రైతుబంధు మండల అధ్యక్షులు సౌళ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మొగిలి శేఖర్ పాల్గొన్నారు.

ఎంపీగా నాన్నకు అవకాశమివ్వండి

పెగడపల్లి : పార్లమెంట్ సభ్యుడిగా మా నాన్న కొప్పుల ఈశ్వర్‌కు ఒక్క అవకా శమివ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామంటూ కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని శుక్రవారం ప్రచారం నిర్వహించారు.

పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా పెగడపల్లి మండలంలోని దోమలకుంటలో ఆయన కూతురు నందిని మండల నాయకులతో కలసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు లోక మల్లారెడ్డి, గోళి సురెందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజేశ్వర్ రావు, బొమ్మెన స్వామి పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం

● నిజామాబాద్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



ప్రచారంలో మాట్లాడుతున్న అభ్యర్థి బాజిరెడ్డి గోవిర్ధన్, ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే

మెట్‌పల్లి, ఏప్రిల్ 26 : రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి మాజీ సీఎం కేసీఆర్ హయంలోనే జరిగిందని, దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలు అమలు చేయలేక చతికిల పడిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు విమర్శించారు. శుక్రవారం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్‌ను బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌తో నిర్వహించారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంట్ ఇచ్చి రైతులను, పెదలకు ఫించన్లు ఇచ్చి ఆదుకున్నాడని, కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని సీఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల కోసం రుణమాఫీ డ్రామా ఆడుతు న్నాడని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్ గెలిపించుకోవాలన్నారు. కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలన అస్తవ్యస్థంగా తయారైందని నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఘటుగా విమర్శించారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌లతో కలిసి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ జాజాల భీమేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని కొత్తపేట, శివాజీనగర్, రామాజీపేట గ్రామాల్లో శుక్రవారం నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్ధతుగా ఎన్నికల ఇన్‌చార్జి, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డిలు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

●బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గెలుపునకు కార్యకర్తలు సైని కుల్లా పని చేయాలని ఎన్నికల ఇన్‌చార్జి, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. రాయికల్ మండలంలోని మైతాపూర్, చెర్లకొండాపూర్, ఇటిక్యాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, మండల శాఖ అధ్యక్షుడు కోల శ్రీనివాస్, మున్సి పల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు గన్నె రాజరెడ్డి, ఉదయశ్రీ, గంగారెడ్డి, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జగిత్యాలరూరల్ : జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలో పాత ధళితవాడలో గ్రామపంచాయితీ అనుమతులకు విరుద్దంగా రోడ్డును ఆక్రమించి ఇండ్లనిర్మాణం చేపట్టిన ధరూర్ గ్రామానికి చెందిన జ్యోతి, చంద్రయ్య, రాము అనే వ్యక్తులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ ధరూర్‌కు చెందిన జైభీమ్ యువజన సంఘం సభ్యులు కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు.

●జగిత్యాల మండలం మోతె శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సారంగాపూర్ మండలం రంగపేట గ్రామానికి చెందిన పోగుల అశోక్ (40) అనే వ్యక్తి శుక్రవారం కరీంనగర్ ఆస్పత్రికి వెళ్తుండగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు.

ధర్మపురి: ధర్మపురి పట్టణంలోని ఆంగ్లోవేదిక్ కాన్వెంట్ హైస్కూల్‌లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందించారు. పాఠశాల యాజమాన్యం, భాధ్యులు ప్రిన్సిపల్ తో ట శంకర్, డైరెక్టర్ గట్ల శ్రీనివాస్, అకాడమిక్ అడ్వైజర్ రాజేంద్రప్రసాద్, సంగనభట్ల సంతోషి పాల్గొన్నారు.

రాయికల్: వరి కోతల సమయంలో రైతులు, హార్వెస్టర్ యాజమానులు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ ఏడీఈ హరీష్ తెలిపారు. వరి కోతల సమయంలో పొలంలో ఉన్న విద్యుత్ స్తంభాల వైర్లుగానీ, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరగానీ పొలం కోస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు ఉంటే సమీపంలోని సబ్‌స్టేషన్‌కు, అక్కడ ఉన్న విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇస్తే విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని, ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సందర్భాల్లో కరెంట్ వైర్లకు హార్వెస్టర్ తగిలితే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు.

●బీఆర్ఎస్ పార్టీ రాయికల్ మండల ప్రధాన కార్యదర్శిగా సీనియర్ నాయకుడు జోగినిపెల్లి తిరుపతి గౌడ్ శుక్రవారం నియమితులయ్యాడు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్ నియామకాన్ని ప్రకటించారు.

మెట్‌పల్లి రూరల్: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవమూర్తులను ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు నిర్వహించి వార్షికోత్సవ కార్యక్రమాలను నిర్వాహించారు.

కథలాపూర్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ గెలుపులో శక్తి కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం శక్తి కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి ఉన్నారు.

కోరుట్ల : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను కార్మిక సంఘాలు విజయవంతం చేయాలని ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు పిలుపునిచ్చారు. పట్టణంలో శుక్రవారం మే డే వేడుకలకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు.

●ఈ నెల 28న శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ తెలిపారు. ఫ్లిప్‌కార్ట్, డెలివరీ, టైమ్స్ నౌ, యాక్సిస్ బ్యాంక్, ఎస్ బ్యాంక్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు జరుగుతాయని అన్నారు. సమాచారం కోసం 8106164653 నంబర్ సంప్రదించాలన్నారు.

బీర్‌పూర్: మండలంలోని తుంగూర్ గ్రామంలో గల పూరాతన గణపతి దేవాలయాన్ని పునర్నిర్మించడానికి శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామానికి చెందిన దన్నపునేని సంజీత్‌రావ్ కళ్యాణి దంపతులు అమేరికాలో స్థిరపడ్డారు. గ్రామం పై ఉన్న మక్కువతో సుమారు 12లక్షల రూపాయల విరాళం గ్రామ పెద్దలకు అందించగా గుడి నిర్మాణాన్ని చేపట్టడం కోసం శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఉమ్మడి సారంగాపూర్ మండల కాంగ్రేస్ పార్టీ ప్రచారక మిటి అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్, గుట్టరాజేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ కొల్లురి ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

బీర్‌పూర్: ఉపాధి హామీ కూలీల మధ్య కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్న తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతుగా మండల కాంగ్రేస్ నాయకులు మంగేళ గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి చేతిగుర్తుకు ఓటువేసి జీవన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీపీ మసర్తి రమేష్, వైస్ ఎంపీపీ బల్మురి లక్ష్మన్ రావ్, పాల్గొన్నారు.

కథలాపూర్: ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి బడి బాట కార్యక్రమం నిర్వహించడం అభినందనీయని మండల విద్యాధికారి ఆనందరావు పేర్కొన్నారు మండలంలోని దుంపేట ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వచ్చే విద్యా సంవత్సరంకు విద్యార్థులను పెంచడానికి బడిబాట కార్యక్రమం నిర్వ హించగా ముఖ్య అతిధిగా హాజయ్యారు. ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి వసతులు కల్పిస్తుందన్నారు. పాఠశాల హెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, ముజాహత్, విష్ణు, పరమేశ్వర్, కృష్ణారావు ఉన్నారు.

మల్యాల: ఎరువులకు సంబంధించి అమ్మ కాలను ఈపాస్ ద్వా రానే చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి వాణి ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లకు సూచించా రు. మల్యాలలో శుక్రవారం డీలర్లతో సమావేశం నిర్వహించారు. రైతులకు కొనుగోలుకు సంబందించి రసీదులను తప్పనిసరిగా ఇవ్వాలని తమ లైసెన్స్‌లు కాలపరిమితి ముగియకముందే రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. అనంతరం పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డీఏవో రాబోయే వానాకాలానికి అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని, ఈ పాస్, నిలువలు సరితూగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధాన్యంను వెంట వెంటనే తూకం వేసి తరలించాలని నిర్వాహకుల కు సూచించారు. డీఏవో వెంట మండల వ్యవసాయ అధికారి కె.చంద్రదీపక్, ఏపీఎం రాజయ్య పాల్గొన్నారు.